# విశ్రాంతిదినము (సబ్బాతు) మరియు ఆదివారమును గూర్చి తెలియజేయు 100 అద్భుత సత్యములు

విశ్రాంతిదినమును ఎందుకు ఆచరించాలి? విశ్రాంతిదినము యొక్క ముఖ్య ఉద్దేశ్యమేమిటి? దానిని ఎవరు నియమించిరి? అది ఎప్పుడు ఎవరి కొరకు నియమింపబడెను? నిజమైన విశ్రాంతిదినము ఏ రోజు? అనేకమంది వారములో మొదటి దినమును, లేక ఆదివారమును ఆచరించుచున్నారు. ఇట్లు చేయుటకు బైబిలులో వారికున్న ఆధారమేమిటి? కొందరు ఏడవ దినమును, లేక శనివారమును ఆచరించుచున్నారు. అట్లు చేయుటకు వారికున్న లేఖనాధారమేమిటి? ఈ రెండు దినములను గూర్చి దేవుని వాక్యమందు స్పష్టముగా పొందుపరచబడిన సత్యములు ఇచ్చుటున్నవి.

01. ఈ భూమిని సృష్టించుట యందు వారములో మొదటి ఆరు దినములు పని చేసిన తరువాత, మహోన్నతుడగు దేవుడు ఏడవ దినమున విశ్రమించెను (**ఆదికాండము 2:1-3**).

02. సబ్బాతు దినమనగా విశ్రాంతిదినము గనుక, ఇది ఆ దినమును దేవుని సబ్బాతు దినము, లేక విశ్రాంతిదినముగా ముద్రించెను. ఉదాహరణకు : ఒక వ్యక్తి ఒకానొక దినమందు జన్మించినప్పుడు, ఆ దినము అతనికి జన్మదినమగును. ఆలాగుననే దేవుడు ఏడవ దినమందు విశ్రమించినప్పుడు, ఆ దినము ఆయనకు సబ్బాతు, లేక విశ్రాంతిదినమాయెను.

03. అందుచేత ఏడవ దినము ఎల్లప్పుడు దేవుని విశ్రాంతిదినముగా ఉండవలెను. నీవు నీ జన్మదినమును నీ పుట్టిన రోజు నుండి వేరొక దినమునకు మార్చుకొనగలవా? లేదు. అదే విధముగా నీవు సృష్టికార్యమునకు జ్ఞాపకార్థమైన జన్మదినముగా ఉన్న దేవుని విశ్రాంతిదినమును ఆయన విశ్రమించని వేరొక దినమునకు మార్చలేవు. కావున ఏడవ దినము ఇంకను దేవుని విశ్రాంతిదినమునై యున్నది.

04. సృష్టికర్త ఏడవ దినమును ఆశీర్వదించెను (**ఆదికాండము 2:3**).

05. ఆయన ఏడవ దినమును పరిశుద్ధపరచెను (**నిర్గమకాండము 20:11**).

06. ఆయన ఏదెను తోటలో ఏడవ దినమును విశ్రాంతిదినముగా నియమించెను (**ఆదికాండము 2:1-3**).

07. అది మానవుడు పాపము చేయక మునుపు నియమింపబడెను, గనుక అది ఛాయా రూపకము కాదు. ఛాయా రూపకములు ఆదాము హవ్వలు పాపము చేసేంత వరకు ప్రవేశపెట్టబడలేదు.

08. అది మనుష్యుల కొరకు నియమింపబడెనని, దానికి తానే ప్రభువైయున్నాడని యేసు ప్రభువు చెప్పుచున్నాడు (**మార్కు 2:27, 28**). మనుష్యులు అని ఇక్కడ వాడబడిన మాట అపరిమితమైనది గనుక అది యూదులకు, అన్యులకు అని కాకుండ సర్వ మానవాళి కొరకు నియమింపబడెను.

09. అది సృష్టికి గుర్తుగా ఉన్నది (**నిర్గమకాండము 20:11; 31:17**). సృష్టికార్యమందు దేవుడు చేసినట్టుగా మనము ఏడవ దినమున విశ్రమించిన ప్రతి సారి, మనము ఆ మహనీయమైన కార్యమునకు జ్ఞాపకార్థముగా దానిని చేయుచున్నాము.

10. అది మానవజాతికి ప్రథముడైన ఆదాముకు ఇయ్యబడెను (**ఆదికాండము 2:1-3; మార్కు 2:27**).

11. కావున మనకు ప్రతినిధిగా, ఆదాము ద్వారా మానవజాతి యంతటికి ఇయ్యబడెను (**అపొస్తలుల కార్యములు 17:26**).

12. అది యూదులకు మాత్రమే నియమింపబడినది కాదు, ఏలయనగా అది యూదులు అవతరించుటకు 2,300 సంవత్సరములకు పూర్వము నియమింపబడెను.

13. బైబిలు దానిని ఎన్నడు "యూదుల విశ్రాంతిదినము" అని కాక, "నీ దేవుడైన యెహోవా విశ్రాంతిదినము" అని పిలుచుచున్నది. దేవుని పరిశుద్ధ

విశ్రాంతిదినమును ఏ విధముగా అపవిత్రపరచుచున్నారన్న విషయమై మనుష్యులు జాగ్రత్తగా ఉండవలెను.

14. పితరుల యుగమంతటిలో విశ్రాంతిదినమును గూర్చియు ఏడు-దినముల వారమును గూర్చియు ఆధారపూరితమైన ప్రస్తావనలున్నవి (**ఆదికాండము 2:1-3; 8:10, 12; 29:27, 28**).

15. అది సీనాయికి ముందే దేవుని ధర్మశాస్త్రములో ఒక భాగమైయున్నది (**నిర్గమకాండము 16:4; 27-29**).

16. అంతట దేవుడు తన నీతి ధర్మశాస్త్రమందు (పది ఆజ్ఞలకు) మధ్యమముగా దానిని ఉంచెను (**నిర్గమకాండము 20:1-17**).
విశ్రాంతిదినము, మార్చివేయబడవని అందరు ఒప్పుకొనే మిగతా తొమ్మిది ఆజ్ఞల వంటిది కాని యెడల దేవుడు దానిని ఎందుకు అక్కడ ఉంచెను?

17. ఏడవ-దిన విశ్రాంతిదినము సజీవుడగు దేవుని మాట చేత ఆజ్ఞాపించబడెను (**ద్వితీయోపదేశకాండము 4:12, 13**).

18. ఆయన తన సొంత వ్రేలితో ఆ ఆజ్ఞను వ్రాసెను (**నిర్గమకాండము 31:18**).

19. దాని శాశ్వత స్వభావమును సూచించుచు, ఆయన దానిని శాశ్వతముగా నిలిచిపోవు రాతి మీద చెక్కెను (**ద్వితీయోపదేశకాండము 5:22**).

20. అది అతి పరిశుద్ధస్థలములో నున్న మందసములో పవిత్రముగా భద్రపరచబడెను (**ద్వితీయోపదేశకాండము 10:1-5**).

21. అత్యంత అత్యవసర పరిస్థితుల యందు కూడ దేవుడు విశ్రాంతిదినమందు పని చేయుటను నిషేధించెను (**నిర్గమకాండము 34:21**).

22. ఇశ్రాయేలీయులు విశ్రాంతిదినమును అపవిత్రపరచిరి గనుక దేవుడు వారిని అరణ్యమందే నశింపజేసెను (**యెహెజ్కేలు 20:12,13**).

23. మనము అబద్ధపు దేవతల నుండి ఆయనను ప్రత్యేకముగా గుర్తించునట్లు, అది నిజ దేవునికి గుర్తుగా ఉన్నది (**యెహెజ్కేలు 20:20**).

24. యూదులు విశ్రాంతిదినమును ఆచరించిన యెడల యెరూషలేము శాశ్వతముగా నిలిచి యుండవలెనని దేవుడు వాగ్దానము చేసెను (**యిర్మీయా 17:24, 25**).

25. విశ్రాంతిదినమును మీరినందున దేవుడు వారిని బబులోనుకు చెరగా పంపెను (**నెహెమ్యా 13:18**).

26. దాని ఉల్లంఘన విషయమై ఆయన యెరూషలేమును నాశనము చేసెను (**యిర్మీయా 17:27**).

27. విశ్రాంతిదినమును ఆచరించు అన్యజనుల మీద దేవుడు ప్రత్యేకమైన దీవెనలు ప్రకటించెను (**యెషయా 56:6, 7**). విశ్రాంతిదినమును ఈనాటి మన భూమి యందు దేవుని ప్రజలు క్రీస్తు రెండవ రాకడ వరకు ఆచరించుదురు (**మత్తయి 24:3, 20**).

28. ఇది పూర్తిగా దైవ నిర్ణీత క్రైస్తవ యుగమును సూచించు ప్రవచనమందున్నది (**యెషయా 56:6-8**). రాబోవు నూతన భూమిలో కూడ రక్షింపబడిన సమస్త జనులు విశ్రాంతిదినమును శాశ్వతముగా గైకొందురు (**యెషయా 66:22, 23**).

29. విశ్రాంతిదినమును గైకొను వారినందరిని ఆశీర్వదించెదనని దేవుడు వాగ్దానము చేసెను (**యెషయా 56:2**).

30. మనము విశ్రాంతిదినమును "ఘనమైనది" అని పిలవాలని ప్రభువుకోరుచున్నాడు (**యెషయా 58:13**). "పురాతన యూదుల సబ్బాతు," "బానిసత్వపు కాడి," మొదలగు పేర్లతో దానిని పిలుచుట యందు ఆనందించు వారలారా, జాగ్రత్త!

31. "తర తరములుగా" పరిశుద్ధ విశ్రాంతిదినము త్రొక్కబడిన తరువాత, అది అంత్యదినములలో పునరుద్ధరించబడవలెను (**యెషయా 58:12, 13**).

32. పరిశుద్ధ ప్రవక్తలందరు ఏడవ దినమును పరిశుద్ధ దినముగా ఆచరించిరి.

33. యేసు ఈ భూమ్మీదికి వచ్చినప్పుడు, ఆయన తన జీవిత కాలమంతయు ఏడవ దినమును పరిశుద్ధ దినముగా ఆచరించెను (**లూకా 4:16; యోహాను 15:10**).

అట్లు చేయుట ద్వారా ఆయన సృష్టికార్యమందు తన తండ్రి మాదిరిని అనుసరించెను. తండ్రి కుమారుల యొక్క మాదిరిని అనుసరించుట యందు మనము సురక్షితముగా ఉండక యుందుమా?

34. ఏడవ దినము ప్రభువు దినమైయున్నది (**ప్రకటన 1:10; మార్కు 2:28; యెషయా 58:13; నిర్గమకాండము 20:10 వచనములు చూడండి**).

35. యేసు ప్రభువు విశ్రాంతిదినమునకు ప్రభువైయున్నాడు (**మార్కు 2:28**), దానిని ప్రేమించి సంరక్షించుటనగా, భర్త తన భార్యకు యజమానుడై యుండి ఆమెను ప్రేమించి సంరక్షించుటయే (**1 పేతురు 3:6**).

36. మానవుని మేలు కొరకైన కృపా నియమముగా ఆయన విశ్రాంతిదినమును నిరూపించెను (**మార్కు 2:23–28**).

37. విశ్రాంతిదినమును రద్దు చేయుటకు బదులు, అది ఎట్లు గైకొనబడవలెనని ఆయన శ్రద్ధపూర్వకముగా మనకు బోధించెను (**మత్తయి 12:1–13**).

38. విశ్రాంతిదినమున "ధర్మమైనది" (**మత్తయి 12:12**) తప్ప మరి యే పనియు చేయకూడదని ఆయన తన శిష్యులకు బోధించెను.

39. తన పునరుత్థానమునకు 40 సంవత్సరముల తరువాత కూడ విశ్రాంతిదినము ప్రార్థనాపూర్వకముగా పాటించబడవలెనని ఆయన తన అపొస్తలులకు ఉపదేశించెను (**మత్తయి 24:20**).

40. యేసు ప్రభువుతో యుండిన భక్తి గల స్త్రీలు ఆయన మరణము తరువాత కూడ విశ్రాంతిదినమును భక్తి శ్రద్ధలతో గైకొనిరి (**లూకా 23:56**).

41. క్రీస్తు పునరుత్థానమైన 30 సంవత్సరముల తరువాత కూడ దేవుని పరిశుద్ధాత్మ దానిని "విశ్రాంతిదినము" అని భావపూర్వకముగా పిలిచెను (**అపొస్తలుల కార్యములు 13:14**).

42. అన్యులకు అపొస్తలుడైన పౌలు, క్రీ.శ. 45లో దానిని "విశ్రాంతిదినము" అని పిలిచెను (**అపొస్తలుల కార్యములు 13:27**). పౌలుకు తెలియక అట్లు చెప్పెనా? కానే కాదు. ఇందును బట్టి మనము పౌలును నమ్ముదుమా లేక క్రీస్తు పునరుత్థానమందు విశ్రాంతిదినము నిలిపివేయబడెనని నొక్కి చెప్పు ఆధునిక గురువులను నమ్ముదుమా?

43. ఆత్మపూర్ణుడైన క్రైస్తవ చరిత్రకారుడు లూకా, క్రీ.శ. 62లో వ్రాయుచు, దానిని "విశ్రాంతిదినము" అని పిలిచెను (**అపొస్తలుల కార్యములు 13:44**).

44. మారుమనస్సు పొందిన అన్యజనులు దానిని "విశ్రాంతిదినము" అని పిలిచిరి (**అపొస్తలుల కార్యములు 13:42**).

45. క్రీ.శ. 49లో జరిగిన మహా క్రైస్తవ సభలో, అపొస్తలులు మరియు వేలాదిమంది శిష్యుల సమక్షములో, యాకోబు దానిని "విశ్రాంతిదినము" అని పిలిచెను (**అపొస్తలుల కార్యములు 15:21**).

46. ఆ దినమందు ప్రార్థన కూడికలు జరుగుట వాడుకయైయున్నది (**అపొస్తలుల కార్యములు 16:13**).

47. ఆ దినమందు నిర్వహించబడిన బహిరంగ సభలలో పౌలు లేఖనములు చదివెను (**అపొస్తలుల కార్యములు 17:2, 3**).

48. ఆ దినమందు బోధించుట పౌలుకు వాడుకయైయున్నది (**అపొస్తలుల కార్యములు 17:2, 3**).

49. ఒక్క అపొస్తలుల కార్యములు గ్రంథములోనే పౌలు ఆ దినమందు 84 సభలు నిర్వహించినట్లు వ్రాయబడెను (**అపొస్తలుల కార్యములు 13:14, 44; 16:13; 17:2; 18:4, 11**).

50. విశ్రాంతిదినమును గూర్చి యూదులకు మరియు క్రైస్తవులకు మధ్య ఎన్నడు ఏ వివాదము జరుగలేదు. ఇది క్రైస్తవులు అప్పటికి ఇంకను యూదులు ఆచరించిన దినమునే (విశ్రాంతిదినమునే) ఆచరించిరనుటకు ఋజువు.

51. పౌలు మీద వారు మోపిన నిందలన్నింటిలో, వారు ఎన్నడు విశ్రాంతిదినమును

మీరిన విషయములో అతనిని నిందించలేదు. పౌలు విశ్రాంతిదినమును గైకొని యుండని యెడల, వారు అతనిని ఎందుకు నిందించి యుండలేదు?

52. తాను ధర్మశాస్త్రమును గైకొనెనని పౌలు తానే భావపూర్వకముగా ప్రకటించెను. "యూదుల ధర్మశాస్త్రమును గూర్చి గాని, దేవాలయమును గూర్చి గాని, కైసరును గూర్చి గాని నేనెంతమాత్రమును తప్పిదము చేయలేదు" (**అపొస్తలుల కార్యములు 25:8**). పౌలు విశ్రాంతిదినమును గైకొని యుండని యెడల, ఇదెట్లు సత్యమగును?

53. విశ్రాంతిదినము క్రొత్త నిబంధనలో **59** సార్లు, ఎల్లప్పుడు పాత నిబంధనలో "విశ్రాంతిదినము" అని పిలువబడిన అదే పేరు ప్రఖ్యాతలతో పేర్కొనబడెను.

54. విశ్రాంతిదినము రద్దు చేయబడెనని గాని, కొట్టివేయబడెనని గాని, మార్చివేయబడెనని గాని, క్రొత్త నిబంధనలో ఎక్కడైనను ఒక్క మాట కూడ చెప్పబడలేదు.

55. ఆ దినమందు పని చేయుటకు దేవుడు ఏ మనుష్యునికైనను అనుమతి ఇయ్యలేదు. ఓ ప్రియ చదువరి, ఏ అధికారము చేత నీవు ఇతర దినముల వలె ఏడవ దినమందు నీకిష్టమైన పనులు చేయుచున్నావు?

56. క్రొత్త నిబంధనలోని ఏ క్రైస్తవుడు, పునరుత్థానమునకు ముందు గాని లేక తరువాత గాని, ఏడవ దినమందు ఎన్నడు తమ కిష్టమైన సామాన్యమైన ఏ పనియు చేయలేదు. అట్లు చేసిన ఒక్క సందర్భమును మీరు కనుగొనిన యెడల, మేము ఈ ప్రశ్నను వెనక్కి తీసికొనెదము. మరి నవీన క్రైస్తవులు బైబిలు క్రైస్తవులకు భిన్నముగా ఎందుకు చేయవలెను?

57. దేవుడు ఏడవ దినములో నుండి తన ఆశీర్వాదమును గాని లేక ప్రతిష్ఠతను గాని ఎన్నడైనను తొలగించినట్టు ఏ ఋజువు లేదు (**1 దినవృత్తాంతములు 17:27**).

58. విశ్రాంతిదినము పాపమునకు ముందు ఏదెను తోటలో ఆచరింపబడినట్టుగా, పునర్నిర్మింపబడు క్రొత్త భూమిలో కూడ అది నిత్యము గైకొనబడును (**యెషయా 66:22, 23**).

59. ఏడవ-దిన విశ్రాంతిదిన ఆజ్ఞ దేవుని సొంత నోటి మాటగా, సీనాయి పర్వతము నొద్ద రాతి మీద ఆయన సొంత వ్రేలితో వ్రాయబడెను గనుక, అది దేవుని ధర్మశాస్త్రములో ఒక ప్రాముఖ్యమైన భాగమునైయున్నది (**నిర్గమకాండము 20 చూడండి**). యేసు ప్రభువు తన పరిచర్యను ప్రారంభించినప్పుడు, తాను ధర్మశాస్త్రమును కొట్టివేయుటకు రాలేదని ప్రకటించెను."ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయ వచ్చితినని తలంచవద్దు, నెరవేర్చుటకే" వచ్చితిని, అనగా మరింత ఖండితము లేదా బలోపేతము చేసెను (**మత్తయి 5:17**).

60. పైకి దేవుని ప్రేమించుచున్నట్లుగా నటించినందుకు యేసు ప్రభువు పరిసయ్యులను వేషధారులని తీవ్రముగా ఖండించెను, అదే ధోరణిలో వారు తమ ఆచారము చేత పది ఆజ్ఞలలో ఒక ఆజ్ఞను నిరర్థకము చేసిరి. ఆదివారపు ఆచరణ మనుష్యులు కల్పించిన ఒక ఆచారము మాత్రమే.

## వారములో మొదటి దినము (ఆదివారము)నకు సంబంధించిన 40 బైబిలు సత్యములు

01. బైబిలులో మొట్టమొదటిగా దాఖలైన విషయమేమిటనగా, వారములో మొదటి దినమైన ఆదివారమున పని జరుగుట (**ఆదికాండము 1:1-5**). సాక్ష్యాత్తు సృష్టికర్త ఈ పనిని చేసెను. దేవుడు భూమిని ఆదివారమున చేసిన యెడల, ఆదివారమున పని చేయుట మనకు పాపమగునా?

02. ఆదివారమున పని చేయుడని దేవుడు ప్రజలను ఆజ్ఞాపించుచున్నాడు (**నిర్గమకాండము 20:8-11**). దేవునికి విధేయత చూపుట నేరమా?

03. పితరులెవ్వరు ఎన్నడు ఆదివారమును పరిశుద్ధ దినముగా ఆచరించలేదు.

04. పరిశుద్ధ ప్రవక్తలెవ్వరు ఎన్నడు ఆదివారమును పరిశుద్ధ దినముగా ఆచరించలేదు.

05. దేవుని భావపూర్వక ఆజ్ఞ చేత, ఆయన పరిశుద్ధ ప్రజలు దాదాపు 4,000 సంవత్సరముల పాటు ఆదివారమును ఒక సామాన్య పని దినముగా

వినియోగించుకొనిరి.

06. దేవుడు తానే ఆదివారమును ఒక "పనిచేయు" దినమని పిలుచుచున్నాడు (**యెహెజ్కేలు 46:1**).

07. దేవుడు ఆ దినమందు విశ్రమించలేదు.

08. ఆయన ఎన్నడు దానిని ఆశీర్వదించలేదు.

09. క్రొత్త నిబంధనలో క్రీస్తు కూడ ఆ దినమందు విశ్రమించలేదు.

10. యేసు ప్రభువు తనకు 30 సంవత్సరములు వచ్చు వరకు వడ్రంగి పని చేసెను (**మార్కు 6:3**). అందరు ఒప్పుకొనుచున్నట్టుగా ఆయన ఆరు దినములు పని చేసి ఏడవ దినమున విశ్రాంతిదినమును ఆచరించెను. కావున ఆయన ఆదివారమంతయు కష్టపడి పని చేసెను.

11. అదే సమయములో అపొస్తలులు కూడ ఆ దినమందు పని చేసిరి.

12. అపొస్తలులు ఎన్నడు ఆ దినమందు విశ్రమించలేదు.

13. క్రొత్త నిబంధనలో క్రీస్తు కూడ దానిని ఎన్నడు ఆశీర్వదించలేదు.

14. ఏ దైవాధికారము చేతనైనను అది ఎన్నడు ఆశీర్వదింపబడలేదు.

15. అది ఎన్నడు పరిశుద్ధపరచబడలేదు.

16. దాని ఆచరణ విషయమై ఒక్క ఆజ్ఞయైనను ఇయ్యబడలేదు, గనుక ఆ దినమున పని చేయుట ఆజ్ఞాతిక్రమము (పాపము) కాదు. "ధర్మశాస్త్రము లేని యెడల అతిక్రమమును లేకపోవును" **రోమా 4:15.** (**1 యోహాను 3:4 కూడ చూడండి**).

17. క్రొత్త నిబంధనలో ఎక్కడను ఆదివారమున పని చేయుట నిషేధింపబడలేదు.

18. దాని ఉల్లంఘనకు ఏ జరిమానా (శిక్షావిధి) లేదు.

19. దాని ఆచరణకు ఏ ఆశీర్వాదము వాగ్దానము చేయబడలేదు.

20. అది ఏ విధముగా ఆచరింపబడవలెనో అని ఒక్క నియమమైనను ఇయ్యబడలేదు. దీనిని మనము ఆచరించాలని ప్రభువు కోరిన యెడల ఇదిట్లుండునా?

21. అది ఎన్నడు క్రైస్తవుల విశ్రాంతిదినమని పిలువబడలేదు.

22. అది ఎన్నడు విశ్రాంతిదినమని ఏ మాత్రమును పిలువబడలేదు.

23. అది ఎన్నడు ప్రభువు దినమని పిలువబడలేదు.

24. కనీసము అది ఎన్నడు విశ్రమించు దినమని కూడ పిలువబడలేదు.

25. ఎటువంటి పరిశుద్ధ ప్రాధాన్యత దానికి జోడించబడలేదు. మరి మనము దానిని ఎందుకు పరిశుద్ధ దినమని పిలువవలెను?

26. అది వట్టి "వారములో మొదటి దినము (ఆదివారము)" అని పిలువబడినది.

27. ఇప్పటి వరకు ఉన్న సాక్ష్యాధారములను బట్టి యేసు ప్రభువు ఆదివారమును గూర్చి ఎన్నడు ప్రస్తావించలేదు, కనీసము దాని పేరును తన పెదవులతో ఉచ్చరించను లేదు.

28. ఆదివారము అను మాట ఆదిమ హెబ్రీ గ్రీకు బైబిలులో ఎన్నడు లిఖింపబడలేదు.

29. దేవుడు గాని, క్రీస్తు గాని, లేక దేవుని ఆత్మ చేత ప్రేరేపింపబడిన ఆయన భక్తులు గాని ఆదివారమునకు అనుకూలముగా అది పరిశుద్ధ దినమని ఎన్నడు చెప్పలేదు.

30. క్రొత్త నిబంధన యంతటిలో వారములో మొదటి దినము (ఆదివారము) కేవలము 8 సార్లు మాత్రమే పేర్కొనబడెను. (**మత్తయి 28:1; మార్కు 16:2, 9; లూకా 24:1; యోహాను 20:1, 19; అపొస్తలుల కార్యములు 20:7; 1 కొరింథీయులకు 16:2**).

31. వీటిలో ఆరు వచనములు అదే వారములో మొదటి దినము (ఆదివారము)ను సూచించుచున్నవి.

32. ఆదివారమున తమ లౌకిక వ్యవహారములను చూచుకొనమని పౌలు పరిశుద్ధులకు ఉపదేశించెను (**1 కొరింథీయులకు 16:2**).

33. క్రొత్త నిబంధన యంతటిలో కేవలము ఒక్క సభ మాత్రమే ఆ దినమందు నిర్వహించబడినట్లు మనము చూడగలము, అది కూడ రాత్రివేళ జరిగిన పౌలు

గారి వీడ్కోలు సభ (**అపొస్తలుల కార్యములు 20:5–12**).

34. దానికి ముందు గాని లేక దాని తరువాత గాని ఆదివారమున మరొక సభ గాని కూడిక గాని జరిగినట్లు ఎటువంటి సమాచారము లేదు.
35. ఆ దినమందు కూడుకొనుట వారికి వాడుక కాదు.
36. ఆ దినమందు రొట్టె విరుచుటకు అవసరమైన నియమమేమియు లేదు.
37. అది జరిగిన ఒకే ఒక్క సందర్భమును మనము కనుగొనగలము, ఇక్కడ రొట్టె విరుచుట అనుదిన ఆహారము పుచ్చుకొనుటే గాని ప్రభు సంస్కార కూడిక కాదు (**అపొస్తలుల కార్యములు 20:7; 2:47**).
38. అది కూడ రాత్రివేళ అర్ధరాత్రి అయిన తరువాత, అనగా సోమవారము దినారంభమున జరిగినది (**అపొస్తలుల కార్యములు 20:7–11**). యేసు ప్రభువు రెండు పర్యాయములు రొట్టెలు విరిచి ఆకలిగా ఉన్న ప్రజలకు ఆహారము పెట్టెను (**మత్తయి 14:19; 15:36**). శిష్యులు కొన్నిసార్లు దీనిని అనుదినము చేసిరి (**అపొస్తలుల కార్యములు 2:42–46**).
39. వారములో మొదటి దినము (ఆదివారము) క్రీస్తు పునరుత్థానమునకు జ్ఞాపకార్థముగా ఉన్నదని బైబిలులో ఎక్కడను చెప్పబడలేదు. ఇది దేవుని ధర్మశాస్త్రమును వ్యతిరేకించు మానవ కల్పిత సిద్ధాంతము (**మత్తయి 15:1–9**). బాప్తిస్మము క్రీస్తు మరణమునకు, భూస్థాపనకు మరియు పునరుత్థానమునకు జ్ఞాపకార్థముగా ఉన్నది (**రోమీయులకు 6:3–5**).
40. చివరిగా, విశ్రాంతిదిన ఆచరణలో మార్పును గూర్చి గాని లేక ఆదివారము యొక్క పరిశుద్ధతను గూర్చి గాని క్రొత్త నిబంధన మౌనముగా ఉన్నది. ఇవన్నియు విశ్రాంతిదినము మరియు ఆదివారమును గూర్చి తెలియజేయు వంద స్పష్టమైన బైబిలు సత్యములు. ఇవి పాత మరియు క్రొత్త నిబంధనలలో ఏడవ దినము (శనివారమే) ప్రభువు విశ్రాంతిదినమని నిస్సందేహముగా ఋజువు చేయుచున్నవి.

**ఈ అంశమును గూర్చి మరింత సమాచారము కొరకు దర్శించండి :**
**www.SabbathTruth.com**


ARADANA ఆరాధన TV

**ప్రతి సోమవారం సాయంత్రం 4:30 గంటలకు**
**ప్రతి మంగళవారం సాయంత్రం 4:30 గంటలకు**
**ప్రతి గురువారం సాయంత్రం 6:30 గంటలకు**

నిరీక్షణ

**ప్రతి ఆదివారం రాత్రి 8:00 గంటలకు**
**ప్రతి శుక్రవారం సాయంత్రం 4:30 గంటలకు**

SUBHAVAARTHA TELEVISION

**ప్రతి శనివారం ఉదయం 8:00 గంటలకు**
**ప్రతి బుధవారం సాయంత్రం 4:00 గంటలకు**


**మీరు ఆలోచించే ప్రశ్నలకు జవాబుల కొరకు సంప్రదించండి :**


**డాక్టర్. టి. నతనయేలు** M.Sc, M.Ed, Ph.D, నరసాపురం, +91 984 989 1158
**పాస్టర్. యన్. హేబెలు నాయక్, మాచర్ల,** +91 918 209 2073
**బ్రదర్. కె. ప్రకాష్, రేపల్లె,** +91 944 148 5075

AMAZING FACTS India

**+91 916 916 4480**
**+91 916 916 4481**

www.AmazingFactsIndia.org • TeluguBibleSchool@AFTV.in


©2020 Amazing Facts, Inc. All Rights Reserved. Printed in India.